

2 లో..

స్టెప్పేసి.. అభినందించి

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం




నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 23 డిసెంబర్ 2025 పేజీలు : 14

## మునగాల మండలంలో నూతన సర్పంచుల ప్రమాణస్వీకారం

మునగాల డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)

మునగాల మండలంలోని 22 గ్రామపంచాయతీలలో ఇటీవల జరిగిన రెండవ దశ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన వివిధ పార్టీలకు చెందిన నూతన సర్పంచులు సోమవారం అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు. గత రెండున్నర సంవత్సరాలుగా సర్పంచులు లేక గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ఈ సందర్భంగా సర్పంచులు తెలిపారు. నేటి నుండి పదవిలోకి వచ్చిన సర్పంచుల ద్వారా గ్రామాభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమాల్లో ఆయా గ్రామాల కార్యదర్శులు, స్పెషల్ అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొని నూతన సర్పంచులకు శుభాకాంక్షలు తెలిపారు.



# విపత్తుల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వరదలుఅగ్ని ప్రమాదాలపై కోదాడలో అవగాహన**

**ప్రజల భద్రతే లక్ష్యం: జిల్లా కలెక్టర్ తేజస్ పవార్**

**కోదాడలో ఘనంగా మాక్‌డ్రిల్**

కోదాడ టౌన్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):

విపత్తులు సంభవించిన సమయంలో ప్రజలు ఎలా అప్రమత్తంగా ఉండాలి, ప్రాణాలను ఎలా కాపాడుకోవాలి అనే అంశాలపై మాక్‌డ్రిల్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ, కేంద్ర హోంశాఖ ఆదేశాలు, తెలంగాణ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సోమవారం కోదాడ పట్టణంలోని అనంతగిరి రోడ్డులో ఉన్న పెద్ద చెరువు వద్ద విస్తృతంగా మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక శాఖ, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలు ప్రత్యక్షంగా రక్షణ చర్యలను ప్రదర్శించాయి. వరదలు, అగ్ని ప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో ప్రజలను ఎలా కాపాడాలో వివరిస్తూ ప్రాక్టికల్‌గా




చూపించారు. చెరువులో మునిగిపోతున్న ఇద్దరు వ్యక్తులను పడవ సహాయంతో ఒడ్డుకు చేర్చి సురక్షితంగా రక్షించారు. గాయాలతో మునిగిపోతున్న మరో ఇద్దరిని ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది రక్షించి ప్రథమ చికిత్స అందించి, వెంటనే ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్‌కు తరలించారు. అలాగే స్పృహ కోల్పోయి పరిస్థితి విషమంగా ఉన్న ఇద్దరికి సీపీఆర్ నిర్వహించి, మెరుగైన...మిగతా 2లో

## భక్తిశ్రద్ధలతో శబరిమల యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు

రామన్నపేట డిసెంబర్ 22 ప్రజా జ్యోతి

రామన్నపేట పట్టణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. హరిహర పుత్రుడు మణికంఠుని మండల దీక్షను అత్యంత భక్తిశ్రద్ధలతో పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములు, శబరిమల క్షేత్ర దర్శనానికి ప్రయాణమయ్యారు. గురుస్వామి సాల్వేరు లింగంస్వామి ఆధ్వర్యంలో ఈ యాత్ర ప్రారంభమైంది. స్వాములు పురోహితుల శశిధర స్వామి,అంజన్ కుమార్, లక్ష్మణస్వామి తదితర స్వాములతో యాత్ర మొదలైంది





## నూతన సర్పంచులు ప్రమాణ స్వీకారం

వార్త 2లో

### ప్రజల సమస్యలకు నిర్లక్ష్యం లేకుండా

## ప్రజావాణి ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



2 లో..

# విపత్తుల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

వైద్యం కోసం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు వివరించారు. బహుళ అంతస్తుల భవనాల్లో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా స్పందించాలి, క్షతగాత్రులను ఏ విధంగా రక్షించాలో అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శించి చూపించారు.



వరదల సమయంలో ఇండ్లు స్లాబ్ లెవల్ వరకు మునిగినప్పుడు ప్రజలను ఎలా తరలించాలో చూపించేందుకు షిరిడీ సాయినగర్‌లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. వర్షాకాలంలో ముంపునకు గురయ్యే



ప్రాంతాల నుంచి 125 మందిని నాలుగు బస్సుల ద్వారా తాత్కాలిక సహాయక శిబిరాలకు తరలించి రక్షణ చర్యలను వివరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో వరదల సమయంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేసి ప్రజలను సురక్షితంగా తరలించినట్లు గుర్తు చేశారు. భవిష్యత్‌లో వరదలు,



అగ్ని ప్రమాదాలు సంభవించినా సమర్థంగా స్పందించేందుకు ముందస్తు ప్రణాళికలో భాగంగా ఈ మాక్‌డ్రిల్ నిర్వహించామన్నారు. రెవెన్యూ, ఫైర్, పోలీస్, ఇరిగేషన్, వైద్య, మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, విద్యుత్ శాఖలు సమన్వయంతో పని చేసి ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, అదనపు ఎస్పీ జనార్దన్‌రెడ్డి, జిల్లా ఫైర్ ఆఫీసర్ వై.కృష్ణారెడ్డి, కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, డీఎస్‌ఓ మోహన్‌బాబు, డిప్యూటీ సీఈవో శిరీష, డీవైఎస్‌ఓ వెంకటరెడ్డి, జిల్లా వెటర్నరీ అధికారి శ్రీనివాస్‌తో పాటు అగ్నిమాపక, పోలీస్, వైద్య ఆరోగ్య, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# స్టేప్పేసి.. అభినందించి

## ప్రమాణస్వీ కారోత్సవములో హల్ చల్ చేసిన ఎమ్మెల్సీ శంకరన్న

**మిర్యాలగూడ, డిసెంబర్ 22,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ నియోజకవర్గంలో సోమవారం పండుగలా జరిగిన పంచాయతీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో పలు



గ్రామాల్లో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ నూతన పాలకవర్గాన్ని అభినందించారు.



వారితో కలిసి సరదాగా  ఆడి, పాడి చిందేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించారని అన్నారు. ఇది తమ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సమర్థవంతమైన పాలనకు నిదర్శనం అన్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన పాలకవర్గం గ్రామాల్లో సమస్యలను గుర్తించి ప్రభుత్వం అందిస్తున్న నిధులతో సమస్యలను పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలని అన్నారు. ఇదే ఊపుతో రానున్న పరిషత్, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలలో శంకర్ నాయకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# ప్రజల సమస్యలకు నిర్లక్ష్యం లేకుండా ప్రజావాణి ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నల్గొండ డిసెంబర్ 22(ప్రజా జ్యోతి ప్రతినిధి ): ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం ఆమె కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చి నిర్లక్ష్యం లేకుండా ప్రజావాణి ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పరిష్కార ప్రక్రియలో జాప్యం జరగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం ప్రజల నమ్మకానికి నిదర్శనమని, ఆ నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత అధికారులదేనని తెలిపారు. ఈ సోమవారం ప్రజావాణిలో (53 ) దరఖాస్తులు రాగా, రెవెన్యూ శాఖకు 26, తక్కిన 27 దరఖాస్తులు వివిధ శాఖలకు సంబంధించి వచ్చాయి. అంతకుముందు జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేసినందుకు ఎన్నికల విధుల్లో పాల్గొన్న అధికారులు,సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, ఇంచార్జ్ డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, చండూరు ఆర్డీవో శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.



# నూతన సర్పంచులు ప్రమాణ స్వీకారం

**-గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం**

**నూతన సర్పంచ్ ను అభిందిస్తున్న మాజీ ఎంపీపీ గూడెపు శ్రీను**

**హుజూర్ నగర్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)**

మండలంలోని 11 గ్రామాల్లో నూతనంగా ఎన్నికైన నూతన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ఆ ఆ గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన సభ ప్రాంగణంలో అధికారికంగా ప్రమాణస్వీకారం చేశారు. బూరుగడ్డ ఎరగని రాధా నాగరాజు, మర్రిగూడెం షేక్ నజియా బేగం, కర్కాల గూడెం మచ్చ వెంకటేశ్వర్లు, గోపాలపురం నందిగామ శ్రీను, వేపల సింగారం చక్కర సైదమ్మ వీరారెడ్డి, అమరవరం కర్నాటి శిరీష, వీర నాగిరెడ్డి, అల్లిపురం గోలి శ్రీనివాస్ ,లింగగిరి మేడి సునీతరమణ, సీతారాంపురం అద్దంకి సైదేశ్వర రావు, శ్రీనివాసపురం కట్ట శ్రీనివాస్, లక్కవరం గౌని లింగస్వామి లతో పాటు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం పలువురు వారిని పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ ప్రజలు నమ్మకంతో ఓటేసి గెలిపించిన మీ నమ్మకాన్ని కొమ్ము చేయకుండా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని వారు వాగ్దానం చేశారు.
కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తా



**దేవరకొండ , పీఏ పల్లి, డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి):**

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు అధికారికంగా సోమవారం పీఏ పల్లి మండలం తిరుమలగిరి గ్రామాపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గా బెల్లి కృష్ణమ్మ ఆంజనేయులు , ఉపసర్పంచ్ గా ఓర్సు రవి కుమార్ మరియు వార్డు సభ్యులతో కలిసి వారిచే మండల ఎంపీడీవో చేతుల మీదగా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయం అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన మా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ, ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఆయా గ్రామాల కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచులకు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

# తిమ్మాపురం సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఎడ్ల వెంకట్ రెడ్డి

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ సింగిల్ విండో చైర్మన్**

**సర్పంచ్ తండ్రి ఎడ్ల వెంకట్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ ఐకాన్ మొహమ్మద్ అబ్దుల్ సమి**



భువనగిరి రూరల్,డిసెంబర్



22(ప్రజాజ్యోతి)భువనగిరి మండలం తిమ్మాపురం గ్రామ,సర్పంచ్,గా ఎడ్ల వెంకట్ రెడ్డి చేత ప్రమాణ స్వీకారం చేయించిన స్పెషల్ అధికారి ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎడ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతు నా పై నమ్మకం తో నన్ను,ఏకగ్రీవంగా ఎన్నికున్నందుకు గ్రామ పెద్దలకు గ్రామ ప్రజలకు మరియు యువత కు రుణ పడి ఉంటానని నా ఏకగ్రీవ ఎన్నిక కు సహకరించిన ప్రతి ఒక్కరికి అదే విధంగా గ్రామ పంచాయతీ పాలక వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ప్రత్యే కంగ మొదటి మీటింగ్ నిర్వహించి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మొదటగా,ఊర్లో నుండి కోతుల,బెడద నివారణిం చడానికి మొదటి సంతకం చేయడం జరిగిందని అన్నారు.అలాగే ఊరి అభివృద్ధి కి పాటు పడతానని అన్నారు.ఈ సన్మానోత్సవ కార్యక్రమం లో ఉప సర్పంచ్ వార్డు మెంబర్ లు ప్రముఖులు ఊరి ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు..

# మండలంలోని కొలువుదీరిన పాలకవర్గం

**ప్రమాణస్వీకారం చేసిన నూతన సర్పంచులు**

చింతపల్లి డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)తెలంగాణ రాష్టంలో మూడు విడతలుగా స్థానిక ఎన్నికల్లో చివరి విడతలోని స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన నూతన పాలకవర్గం కొలువుదీరింది.చింతపల్లి మండలంలోని 36 గ్రామపంచాయతీల్లో 4 గ్రామపంచాయతీలు ఏకగ్రీవం కాగా మిగతా 32 గ్రామపంచాయతీలో పోలింగ్ నిర్వహించారు.స్థానికంలో గడియగౌరరం,గొడుకొండ్ల,కుర్మపల్లి



పంచాయతీల్లో ముగ్గురు అభ్యర్థులు ఇండిపెండెంట్ గా పోటీచేసి విజయం సాధించారు.దీంతో సోమవారం ప్రతి గ్రామపంచాయతీలో సర్పంచి,ఉపసర్పంచి,వార్డు నెంబర్లు అధికారుల చేతులు మీదిగా ప్రమాణస్వీకారం చేశారు.ప్రతి పంచాయతీలో ప్రమాణస్వీకారం చేసిన నూతన సర్పంచులు తమ గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు.నిత్యం



ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామఅభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని ప్రభుత్వ పథకాలను,ప్రత పేదవారికి అందేలా చూస్తానని తెలిపారు.పార్టీలకు అతీతంగా ఎలాంటి విభేదాలు పెట్టుకోకుండా కలిసికట్టుగా పనిచేస్తానన్నారు.

# సర్పంచిని సన్మానించిన యువజన నాయకులు



చింతపల్లి డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) స్థాయిని ఎన్నికలో గెలుపొందిన నూతన సర్పంచులను అభిమానులు శాలువతో ఘనంగా సన్మానించారు.చింతపల్లి మండలం తీర్మలాపురంలో నూతన సర్పంచి ఉజ్జిని కిషన్ రావు ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎన్నికల్లో ప్రత్యర్థిపై బిఆర్ఎల్ అభ్యర్థి కిషన్ రావు 41 ఓట్లతో ఘనవిజయం సాధించారు.మూడో విడతలో గెలుపొందిన అభ్యర్థులను సోమవారం చింతపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయల్లో ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఇందులోని భాగంగా తీర్మలాపురం గ్రామపంచాయతీలో సర్పంచి,ఉపసర్పంచి,వార్డు సబ్యులు ప్రమాణస్వీకారం చేశారు.అయితే సర్పంచి ఉజ్జిని కిషన్ రావుని బిఆర్ఎల్ యువజన నాయకులు తూటుపల్లి యాదగిరి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత ఐడీ కార్డులు పంపిణీ

ఆత్మకూరు ఎం డిసెంబర్ 22(ప్రజా జ్యోతి)

ఆత్మకూరు మండలం మొరిపిరాల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఎంబీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత ఐడీ కార్డులు పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ మజ్జిగ బలరామ్ స్వయంగా విద్యార్థులకు ఐడీ కార్డులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం



నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

# మాటకు కట్టుబడి ఉన్న సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

**ఇచ్చిన మాట ప్రకారం సర్పంచ్ గా ప్రమాన స్వీకారం చేసిన వెంటనే**

**తొలి సంతకం కోతుల నివారణ**

భువనగిరి,రూరల్ డిసెంబర్ (22ప్రజాజ్యోతి)బిఎన్ తిమ్మపురం,గ్రామ సర్పంచ్ గా ఎడ్ల వెంకట్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం నూతన,పాలకవర్గంతో మొదటి మీటింగ్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మొదటి మీటింగ్ లో సర్పంచ్ మాట్లాడుతూ తన ప్రాణ స్నేహితుడు సమి భాయ్ సహకారంతో,గ్రామంలో ప్రధాన సమస్య,అయినటువంటి కోతుల సమస్య ను తీర్చాలనే ఉద్దేశంతో,పాలకవర్గంతో చర్చించి,సర్పంచ్ గా తను హామీ ఇచ్చిన విదంగా తన తొలి సంతకం కోతులు పట్టించే తోలి తీర్మానంపై చేయడం జరిగిందని అన్నారు.అదే విధంగా గ్రామం లో ఎటువంటి సమస్య ఉన్న తన భుజాన వేసుకొని ప్రతి ఊరు సమస్య ను తన సమస్య గా భావించి పరిష్కారం చేస్తానని నేటి నుండి మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.అలాగే ఊరిలో ఎటువంటి సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తీసుకొా రావాలని అన్నారు.ఈ



కార్యక్రమంలో గ్రామ పెద్దలు భువనగిరి,మాజీసింగిల్విండో చైర్మన్ ఎడ్ల సత్తి రెడ్డి,సమి బాయ్,బబ్లు బాయ్,మాజీ ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనే యులు మాజీ కౌన్సిలర్ సతీష్,మాజీ ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి,ఉప సర్పంచ్ పిన్నం శ్రీశైలం,వార్డు సభ్యులు దొంకేన పాండు,జిన్న కవిత,జూపల్లి లావణ్య,ఉడుత మణికంఠ,జిన్న నర్సింహ,పిన్నం హంసమ్మ,పిన్నం కవిత,తోటకురి రమేష్,తోటకూరి పాండు.మోర నర్షి రెడ్డి,దొంకేన అశోక్,మోరరాం రెడ్డి రావుల మహిపాల్ అనిల్ రాము నగేష్,మల్లేష్,అమరెందర్ పాల్గొన్నారు.

# సర్పంచ్‌గా బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ప్రమాణస్వీకారం

## అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతాం : నూతన సర్పంచ్

**ఆత్మకూరు ఎం డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):**



గ్రామం పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ ఆత్మకూర్ మండలంలోని పలు గ్రామాల నూతనంగా ఎన్నికైన సర్పంచులు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆత్మకూర్ గ్రామ సర్పంచ్ గా బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ ని వార్డ్ నెంబర్లు తో సహా ఎంపిడిఓ రాములు నాయక్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేయించారు..సందర్భంగా సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతు గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వొమ్ము చేయమని స్పష్టం చేశారు గ్రామ అభివృద్ధి సంక్షేమం పారదర్శక పాలనే ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రతి వార్డుకు సమన్యాయం చేస్తూ ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని యువత, మహిళలు రైతులు పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తానని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించమని వారు పిలుపునిచ్చారు.తాగునీరు, రోడ్లు, డ్రైనేజ్, పారిశుద్ధ్యం, మహిళా సాధికారత, యువత ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ప్రతి వర్గానికి సమాన న్యాయం చేస్తూ ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిరంతరం గ్రామ సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొని నూతన సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు.

# బ్రిలియంట్ స్కూల్‌లో ఘనంగా అంతర్జాతీయ గణిత దినోత్సవం



ఆత్మకూర్ ఎం డిసెంబర్ 22(ప్రజా జ్యోతి)
మన కేంద్రంలో బ్రిలియంట్ స్కూల్‌లో అంతర్జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల వ్యాసరచన మరియు ప్రసంగ పోటీలను నిర్వహించి, విజేతలకు సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది.
గణిత బోధనలో కృషిచేసే ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పావని కోటేశ్వరి మాట్లాడుతూ, గణితం ప్రతి ఒక్కరి జీవితంలో కీలక పాత్ర పోషిస్తుంది. తార్కిక ఆలోచనలను పెంపొందించడానికి ఇది పునాది" అని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, సూర్య, రజిత, వైష్ణవి, విజయ, నాగరాణి, లావణ్య, మెహరాజ్, నాగలక్ష్మి, గౌతమి, మౌనిక, అశ్విని, భవాని, ఉమ, అఖిల పాల్గొన్నారు.

# పాలకురాలిగా కాదు సేవకురాలిగా పని చేస్తా సర్పంచ్ లిక్కి గురవమ్మ వెంకటయ్య



**కోదాడ టౌన్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):**

ండలం తొగర్రాయి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లిక్కి గురవమ్మ వెంకటయ్య మాట్లాడుతూ, పాలకురాలిగా కాకుండా సేవకురాలిగా పని చేసి గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై నమ్మకంతో ఇప్పటికే రెండుసార్లు ఎంపీటీసీగా, ఇప్పుడు సర్పంచ్‌గా గెలిపించారని పేర్కొన్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారం, గ్రామ పెద్దల సూచనలు, యువత ఆలోచనలకు అనుగుణంగా తొగర్రాయి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి హరి కిషోర్ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అభిలాష్, ఉపసర్పంచ్ ఉమ మహేశ్వరి, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేదీప్య పాఠశాల లో ఘనంగా గణిత వైజ్ఞానిక ప్రదర్శన

**భువనగిరి డిసెంబర్ 22**

(ప్రజాజ్యోతి)భువనగిరి పట్టణం లోని స్థానిక దేదీప్య స్కూల్లో



శ్రీనివాస,రామానుజన్ జయంతి ని ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల లో నిర్వహించిన ఈ గణిత వైజ్ఞానిక ప్రదర్శన అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్బంగా సమాజంలో గణితం అనేది మనిషి జీవితంలో చాలా అవసరం అని ప్రధానోపా ధ్యాయులు శేషగిరిరావు అన్నారు. విద్యార్థులు వివిధ రకాలైన లెక్కలకు,సంబంధించిన ప్రదర్శనలు అందరినీ అలరించాయి.ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు శేషగిరిరావు డైరెక్టర్ రంగారావు, రమ్య శంకర్ వీరు,జ్యోతి గణిత ఉపాధ్యా యులు,నరేష్ భవాని,భార్గవి నాజియా రిజ్వానా సునీత హుస్సేని ఉపాధ్యాయ బృందం తల్లి దండ్రులు,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పదవిలో అడుగుపెట్టగానే హామీ అమలు.. మంగలి తండా సర్పంచ్‌కు ప్రశంసలు



కోదాడ టౌన్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):
ఇచ్చిన మాటను బాండ్ పేపర్‌పై రాసిచ్చినట్టే నిలబెట్టుకున్నారు మంగలి తండ సర్పంచ్ ధారావత్ బాబ్జి నాయక్. సూర్యాపేట జిల్లా కోదాడ మండల పరిధిలోని మంగళతండ గ్రామ సర్పంచ్‌గా సోమవారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం, సొసైటీ గోడంకు అవసరమైన రెండు గుంటల భూమిని గ్రామ సొసైటీకి అప్పగించారు.ఎన్నికల సమయంలో గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సొసైటీ గోడంకు భూమి కేటాయిస్తానని ప్రకటించిన బాబ్జి నాయక్, అధికారికంగా బాధ్యతలు చేపట్టగానే ఆ హామీని కార్యరూపంలోకి తీసుకొచ్చారు. గ్రామ సొసైటీకి అందించిన భూమిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సర్పంచ్ చర్యపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే కాకుండా, పదవిలోకి రాగానే అభివృద్ధి దిశగా అడుగులు వేయడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి తనవంతు బాధ్యతగా ఎల్లప్పుడూ పనిచేస్తానని ఈ సందర్భంగా సర్పంచ్ ధారావత్ బాబ్జి నాయక్ తెలిపారు.

# పాలడుగు స్వతంత్ర అభ్యర్థి సర్పంచ్ గా ప్రమాణ చేసిన అంతటి భగవంతు

మోత్కూర్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని పాలడుగు గ్రామపంచాయతీలలో పంచాయతీ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకారం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని నూతన సర్పంచులను శాలువా, పూలమాలలతో సన్మానించారు.



# గొర్రెల,మేకల నట్టల నివారణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి - జాయింట్ డైరెక్టర్ రమేష్



నార్కట్ పల్లి, డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో గొర్రెలకు మరియు మేకల నట్టల నివారణ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ జీవి రమేష్, మరియు నార్కట్ పల్లి గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ గౌడ్ ఈ కార్యక్రమాని ప్రారంభించారు. ఈ కార్యక్రమము ఈనెల 22వ తారీకు నుండి 31 తారీకు వరకు మండలంలోని వివిధ గ్రామాలలో గొర్రెల కాపరులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గొర్రెలు,మేకలకు, నట్టల నివారణ మందులు త్రాపడం వలన గొర్రెలు, మేకలు,బలిష్టంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి ఆంబోతు రవి నాయక్, అమ్మనబోల్ పశువైద్యాధికారి భార్గవ సంతోష్ ,ఎండీ రియాజ్ ఎల్ఎస్ఏ రియాజ్ ఆఫీస్ సభార్డినేట్ గోపాల మిత్ర భాస్కర్ మరియు గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు.

# రేపాల గ్రామపంచాయతీ నూతన పాలకమండలికి రేపాల వెల్ఫేర్ ట్రస్ట్ ఘన సన్మానం

మునగాల డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):రేపాల గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు పాలకమండలిని రేపాల వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు పానుగోటి కోటయ్య ఘనంగా సన్మానించారు.సర్పంచ్ మోగిలిచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ, రేపాల వెల్ఫేర్ ట్రస్ట్ గ్రామ అభివృద్ధి కోసం చేపట్టే ప్రతి కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ట్రస్ట్ అభివృద్ధికి పాలకమండలి ఎల్లప్పుడూ తోడ్పాటునిస్తుందని, గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలనే ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఉప సర్పంచ్ మరియు కార్యదర్శి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ, ఎల్లవేళలా ట్రస్ట్ కు తమ సహాయ సహకారాలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి బ్రహ్మారెడ్డి, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రావులపెంట వెంకటేశ్వర్లు, ట్రెజరర్ వెంపటి వెంకటరమణ, సభ్యులు సోమపంగు ముత్యాలు, వాసు, మేకల వెంకటేశ్వర్లు, పానుగోటి లింగయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# గ్రామాభివృద్ధే మా ధ్యేయం

మునగాల డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):%-

%గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ మునగాల గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు సోమవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, స్థానిక తహసిల్దార్ వి. సరిత వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని, ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుపై దృష్టి సారిస్తామని తెలిపారు. ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ ప్రజలతో కలిసి



నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తామని ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా నల్లపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ మునగాల గ్రామపంచాయతీకి నల్లపాటి శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంవత్సరానికి 5 లక్షల రూపాయల చొప్పున 25 లక్షల రూపాయలు గ్రామపంచాయతీకి అభివృద్ధికి ఉపయోగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, రిటైర్డ్ ఉద్యోగులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్, ఉపసర్పంచ్, శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధే నా ధ్యేయం - కందుల రామకోటిరెడ్డి

ఘనంగా ప్రమాణస్వీకార మహోత్సవం

బిఆర్ఎస్ శ్రేణుల భారీ ర్యాలీ

చింతలపాలెం డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) : గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని చింతలపాలెం సర్పంచ్ కందుల రామకోటి రెడ్డి స్పష్టం చేశారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తహశీల్దార్ సురేందర్ రెడ్డి చేతుల మీదుగా కందుల రామకోటి రెడ్డి సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. అంతక ముందు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని నినాదాలతో సందడి చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గ్రామంలో సమానత్వం, సామాజిక న్యాయం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన కందుల రామకోటి రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తన ప్రధాన అజెండా అని అన్నారు. తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి



మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించి, ప్రజలకు పాలన మరింత దగ్గర చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగాల అనంతమ్మ, బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, మైబల్లి, సీపీఎం నాయకులు సుందర మోలేశ్వర్ రెడ్డి, జంగాల పుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి నాగుల్ మీరాతో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షలు

ఆలేరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో రంగనాయక గుడి కుమ్మరివాడ లో శరత్ మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లు శ్రీజ, లావణ్య, వంశీ సుమారు 70 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఈ అవకాశాన్ని



ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటి పరీక్షలు ఉచితంగా చేసి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు

## ఉత్సాహంగా జరిగిన సర్పంచ్ వార్డ్ సభ్యుల ప్రమాణ స్వీకారం

మోత్కూర్, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని అనాజిపురం గ్రామ పంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పంచాయతీ ప్రత్యేక అధికారుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్‌గా బీసు వెంకటయ్య అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ బీసు వెంకటయ్య మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. తాగునీటి సమస్యల పరిష్కారం, పారిశుధ్య నిర్వహణ, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సహకారంతో పారదర్శక పాలన అందించి అనాజిపురం గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తానని అన్నారు.



# ఆడ పిల్లలను ఎదగనిద్దాం..బేటీ బచావో బేటీ పడావో

## బాల్య వివాహాలు జరిపిస్తే కఠిన చర్యలు తప్పవు

**న్యాయ మూర్తి వి,మాధవిలత**



భువనగిరి రూరల్ డిసెంబర్ 22(ప్రజాజ్యోతి)జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ,యాదాద్రి భువనగిరి అధ్యక్షులు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు సూచనల మేరకు న్యాయ మూర్తి,సంస్థ కార్యదర్శి వి,మాధవి లత తుర్కపల్లి బొమ్మలరామారం, రామ స్వామి తండ,మాల్యాల మాదాపూర్ గ్రామాలలో ప్రజలతో,ముఖాముఖి జరిపి బాల్య వివాహాల నిరోధకంపై అవగాహన,సహాయంసపోర్ట్,సంబంధిత చర్యలు తీసుకో వటం మరియు,బాల్య వివాహ నిరోధక చట్టం1929పై అవగాహన శిక్షలు, షెడ్యూల్ ట్రైబ్స్ పై సంవాద్ పథకం అంశాలపై, వివరించి న్యాయ సేవ సంస్థ రూపొందించిన కరపత్రాలను అందచేసారు, అనంతరం ఆదరణ,జి.సి.యం బాలల రక్షణ కేంద్రాలను, సందర్శించి తగు సూచనలు చేసి బాలల హక్కులు, బాల్య వివాహ నిషేధంపై వ్యాస రచన,పోస్టర్ మేకింగ్ పోటీలలో పాల్గొన్న వారికి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నుండి సర్టిఫికెట్ లను అందచేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ సహాయ న్యాయవాది జి.నాగరాజు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి నా ద్వేయం

టంగుటూరు సర్పంచ్ జూకంటి అనిల్

ఆలేరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి

గ్రామ అభివృద్ధి నా ద్వేయంగా ముందుకు పోతానని టంగుటూరు సర్పంచ్ జూకంటి అనిల్ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో నూతన




సర్పంచి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరితో మమేకమై ఉంటూ వారి సమస్యలు తీర్చడానికే సర్పంచిగా గెలుపొందనన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేసి చూపిస్తానన్నారు. గ్రామంలో ఏ సమస్య ఉన్న ముందుగా నాకు సమాచారం అందించాలన్నారు. అందరితో కలిసికట్టుగా పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూపాలి అక్షయ రాజు, పంచాయతీ కార్యదర్శి రాహుల్ రెడ్డి,వార్డు సభ్యులు , యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కొల్లూరు సర్పంచ్ గా జనగాం సుధారాణి ప్రమాణ స్వీకారం

**గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతా**




ఆలేరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి


యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు గ్రామ నూతన సర్పంచ్ గా జనగాం సుధారాణి అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సర్పంచ్ జనగాం సుధారాణి మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమపై నమ్మకం తో గెలిపించినందుకు ముందుగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. గ్రామ అభివృద్ధి సంక్షేమం పారదర్శక పాలనే ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని యువత మహిళలు రైతులు పేద వర్గాల అభ్యుదయ లక్ష్యంగా పనిచేస్తానన్నారు. గ్రామంలో త్రాగునీరు రోడ్లు డ్రైనేజీ పారిశుధ్యం మహిళ సాధికారత యువత ఉపాధి అవకాశాల కల్పనకు ముందుగా ప్రాధాన్యం ఇస్తామన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిరంతర గ్రామ సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాజుల దశరథ, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శశికాంత్, కారోబార్ రమేష్, ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటా

**తూర్పు గూడెం గ్రామ సర్పంచ్ దుపటి లక్ష్మీ వెంకటేష్**

**ఆలేరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి**

ప్రజలతో నిరంతరం ఉంటూ వారి సమస్యల పరిష్కారానికే సర్పంచ్ గా బాధ్యతలు తీసుకున్నానని తూర్పు గూడెం గ్రామ సర్పంచ్ ధూపటి లక్ష్మి వెంకటేష్ అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని తూర్పు గూడెం గ్రామంలో నూతన గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం కార్యక్రమం ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్న పరిష్కరిస్తామన్నారు. యువత చెడు అలవాట్లకు పాటుపడకుండా చూసుకుంటానన్నారు. విద్యకు కావలసిన లక్షణాలు యువతకు అందిస్తామన్నారు.




గ్రామంలో ప్రతి ఒక్కరితో మమేకమై ఉంటూ సమస్యలు పరిష్కరించడానికి ముందుకు సాగుతానన్నారు. గ్రామంలో గీతా కార్మికులు పడుతున్న అవస్థలు చూసి మట్టి రోడ్లను తారు రోడ్డుగా తయారు చేస్తామన్నారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్ సమస్య లేకుండా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, ఉప సర్పంచ్ ,వార్డు సభ్యులు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ పంచాయతీగా సంస్థాన్ నారాయణపురంను మారుస్తా

**ఉప్పల విజయలక్ష్మి లింగస్వామికి 3029 ఓట్లతో రాష్ట్రస్థాయి మెజారిటీ ఇచ్చినందుకు అభినందనలు**

**అభినందించిన సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,

డిసెంబర్ 22, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచిగా ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కి అత్యంత భారీ మెజారిటీ ఇచ్చిన ందుకు గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ గా ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, ఉప సర్పంచ్ మల్లారెడ్డి, వార్డు సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శాలువాలు కప్పి అభినందించారు. అనంతరం గ్రామంలో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన నిధులు గ్రామాలకు రాలేదన్నారు. రిజర్వేషన్ల విషయం కూడా పంచాయతీ ఎన్నికలు ఆలస్యం కావడానికి ఒక కారణంగా భావిస్తున్నామన్నారు. రెండేళ్లు ఆలస్యమైన ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించడంతో ప్రజలు పాలకవర్గాలను ఎన్నుకున్నారని తెలిపారు. ఈ గ్రామంలో ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పై నమ్మకంతో అతి భారీ మెజార్టీని కట్టబెట్టారని తెలిపారు. అందుకు తగినట్లుగానే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

**ఇక ప్రజాసేవలో నిమగ్నం కావాలి: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం**

గ్రామపంచాయతీ ఎన్నికలు ముగిసినందున నూతన సర్పంచులు పాలకవర్గ సభ్యులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సిపిఐ




ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి లు అన్నారు. సంస్థాన్ నారాయణపురం కేంద్రంలో సిపిఐ కాంగ్రెస్ పార్టీ కలిసి పంచాయతీ ఎన్నికల్లో పాల్గొని గ్రామపంచాయతీనీ కైవసం చేసుకున్నారు. సోమవారం కాంగ్రెస్ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, సిపిఐ పార్టీకి చెందిన ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, గెలుపొందిన రెండు పార్టీల వార్డు సభ్యులను అభినందించారు. అనంతరం కోతలాపురం సిపిఐ సర్పంచ్ కురిమిద్దే వినోద శ్రీనివాస్, మహమ్మదాబాద్ సర్పంచ్ ముత్యాల అంజయ్య, వార్డు సభ్యులను అభినందించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగి పాలకవర్గాలు ఎన్నికైనందుకు గ్రామాలలో పేరుకు పోయిన సమస్యలను పరిష్కరించుకోవడానికి కృషి చేయాలన్నారు. గ్రామాలలో ఉండే సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేయడానికి సర్పంచులు, పాలకవర్గాలు కృషి చేయాలని సూచించారు.

# పనకబండ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి ఘన సన్మానం

మోత్కూర్ డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని పనకబండ గ్రామపంచాయతీకి నూతనంగా ఎన్నికైన పాలకవర్గం ప్రమాణ



స్వీకారోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి ఇంచార్జి శ్రీ కడియం రామచంద్రయ్య, భువనగిరి పార్లమెంట్ నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్ లోతుకుంట రేణుక అనిల్, ఉపసర్పంచ్ రాదారం మల్లేష్, వార్డు సభ్యురాలు పైళ్ల మహాలక్ష్మి తదితరులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నూతన పాలకవర్గం గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మోత్కూర్ మండల అధ్యక్షులు గూడే మధుసూదన్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు, మేడబోయిన యాదగిరి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గుప్త, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎడ్ల రాము, మండల ప్రధాన కార్యదర్శి పైళ్ల సతీష్, కార్యదర్శి బత్తిని సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోగుల వెంకన్న, లోతుకుంట స్వామి, మహేశ్వరం సంజీవ, బత్తిని జయరాములు, బోటిక నర్సింహా, మహేశ్వరం నిఖిత, బత్తిని కౌసల్య, బత్తిని నవీన్, జినుకలి నాగరాజు, శివ, నవీన్, పొన్నబోయిన వీరయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.

# గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

### మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి

హాలియా,డిసెంబర్22(ప్రజా జ్యోతి)
నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు ఉప సర్పంచులు వార్డు సభ్యులు తమ గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని అనుముల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల నూతన సర్పంచుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. గ్రామాలలో పేరుకుపోయిన మౌలిక వసతులు రోడ్లు డ్రైనేజీలు విద్యుత్ మంచినీరు సమస్యలు ఉన్నట్లయితే ప్రభుత్వ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి తక్షణమే



పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి,కుందూరు రాజేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి, నకిరేకంటి సైదులు మాదిగ,రంజిత్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా భార్య.. వార్డు సభ్యుడుగా భర్త

## అవంతీపురం లో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

మిర్యాలగూడ, డిసెంబర్ 22,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గ్రామంలో సోమవారం కొత్తగా ఎన్నికైన పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. సర్పంచ్ గా వల్లాస్ సుజాత ఉండగా, భర్త వల్లాస్ సురేష్ వార్డ్ సభ్యుడు గా ప్రమాణ స్వీకారం చేశారు. భార్యాభర్తలు ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. గతంలో ఎంపీటీసీగా ఉన్న సురేష్ కు గ్రామంలో మంచి పేరు ఉంది, ఈసారి ఎన్నికల్లో సురేష్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్నప్పటికీ రిజర్వేషన్ మహిళకు కేటాయించడంతో తన భార్య సుజాతను రంగంలోకి దింపి తాను కూడా 10వ వార్డు సభ్యుడుగా పోటీ చేసి విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలిచిన వారిని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు కాకునూరి బసవయ్య గౌడ్ తదితరులు అభినందనలు తెలిపారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమ పైన నమ్మకంతో అభిమానంతో ఓట్లు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అందరి సహకారంతో గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధిలో మండలంలోనే మొదటి స్థానంలో నిలిపేలా కృషి చేస్తామని తెలిపారు.

# గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి సందర్భంగా జాతీయ గణిత దినోత్సవం.

నాగారం డిసెంబర్ 22 ప్రజా జ్యోతి.

సుప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నాగారం మండల కేంద్రంలోని గణిత విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత ఎమ్ఈఓ వాసం ప్రభాకర్ మాట్లాడుతూ మాట్లాడుతూ, నిత్య జీవితంలో గణితం ప్రాధాన్యత ఎంతో ఉంటుందని, అలాంటి గణిత శాస్త్ర రంగంలో ఎనలేని కృషి చేసిన శ్రీనివాస రామానుజన్ అతి చిన్న వయసులోనే ప్రపంచ గణిత మేధావిగా గుర్తింపు పొందారని అన్నారు. , పోటీ పరీక్షల్లో రాణించాలంటే గణితంలో మంచి ప్రాధాన్యత కలిగి ఉండాలని, ప్రతి విద్యార్థి గణితం పట్ల చక్కని అవగాహన కలిగి ఉన్నప్పుడే వారు విజేతలుగా రాణిస్తారని అన్నారు. గణితంలో రాణించిన వారు ఇతర శాస్త్రాలలో కూడా రాణించగలరని, ఆయా ఉద్యోగాలకు నిర్వహించే పోటీ పరీక్షల్లో గణితం ప్రాధాన్యత ఎంతో ఉంటుందని, కావున ప్రతి విద్యార్థి గణితం పట్ల మంచి



అవగాహన కలిగి ఉండాలని అన్నారు. శ్రీనివాస రామానుజన్ ప్రతిపాదించిన గణిత సిద్ధాంతాలను ఇప్పటికీ గణిత మేధావులు పరిష్కరించలేక పోతున్నారని, అటువంటి గొప్ప మేధావి మన భారతీయుడు కావడం మనందరికీ గర్వకారణమని అన్నారు. దశరథ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష నో నిర్వహించగా వర్ధమానుకోట ఉన్నత పాఠశాల విద్యార్థులు నికేష్ ,మని%శ్%ధర్ మొదటి రెండు బహుమతులు గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో రాజేశ్వరి, ప్రధానోపాధ్యాయులు బూరహనుద్దిన్ , గణిత ఉపాధ్యాయుడు రాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్ద బావి (చాకంపల్లి) నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

ఆలేరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నూతన గ్రామపంచాయతీగా ఏర్పడ్డ పెద్ద బావి (చాకంపల్లి) నూతన పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్.గా రజిత శ్రీరాములు ను ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం రజిత శ్రీరాములు మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సమస్య రాకుండా చూసుకుంటామన్నారు. పెద్ద బావి కొత్తగా గ్రామపంచాయతీగా ఏర్పడడంతో ముందుగా గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో మంచినీటి సమస్య పారిశుద్ధ సమస్య రాకుండా చూసుకుంటామన్నారు. ప్రతి ఒకరితో మమేకమై ఉంటూ పార్టీలకు అతీతంగా పనిచేసి చూపిస్తామన్నారు. యువతకు ఉపాధి అవకాశం కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నిస్తామన్నారు. అందరితో కలిసికట్టుగా పనిచేసే అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చేపూరి అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాయికుమార్ వార్డు సభ్యులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు



# చిన్న నారాయణపురంలో పోలీస్ బందోబస్తుతో ప్రమాణ స్వీకారం

నార్కట్ పల్లి, డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం చిన్న నారాయణపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్గా గెలుపొందిన మెరుగు అనిత- సత్తయ్య యాదవ్ మరియు పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాధవ ఏడవల్లి మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఎంపీడీవో ఉమేష్ కుమార్, జిల్లా మహేష్, శిగవిష్ణు గౌడ్, మేరెడ్డి రుద్రా రెడ్డి పాల్గొన్నారు. చిన్న నారాయణపురం లో పోలీస్ బందోబస్తు: చిన్న నారాయణపురం గ్రామపంచాయతీ ప్రమాణ స్వీకారం ఉత్కంఠకు సరే లేపింది. కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించినట్లు గెలుపు పత్రం అందజేయగా తానే గెలిచిన అన్నట్టు బి ఆర్ ఎస్ పార్టీ



ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. దీంతో ఉదయం జరగాల్సిన కార్యక్రమం మధ్యాహ్నానికి వాయిదా పడింది. అవాచనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బలగాలతోభారీగా మోరించారు. దీంతో ఏం జరుగుతుందోనని గ్రామస్తుల ఆందోళన చెందారు.

# గుర్రం తండా అభివృద్ధికి కృషి

చివ్వెంల డిసెంబర్ 22(ప్రజా జ్యోతి):గుర్రం తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని గుర్రంతండా గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన ధరావత్ వినోద్ కుమార్ అన్నారు.సోమవారం గుర్రం తండా నూతన గ్రామ సర్పంచ్,ఉప



సర్పంచ్,వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఇచ్చిన హామీల అన్నింటిని నెరవేరుస్తానని అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు.

# గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

చింతలపాలెం డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) : శోభనాద్రి గూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ అమేర విజయలక్ష్మివెంకటేశ్వర్లు అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పాలకవర్గ సభ్యులతో కలిసి సోమవారం ఆమె ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు గ్రామస్తులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు సర్పంచ్ కృతజ్ఞతలు తెలిపారు.

అనంతరం మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రహదారులు, పారిశుధ్యం, విద్య, ఆరోగ్య సేవల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. మహిళలు,



యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్న సర్పంచ్, పాలకవర్గ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేసి శోభనాద్రి గూడెం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు.

# నూతన సర్పంచులకు పుష్పగుచ్ఛం అందజేత

ఆలేరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని



అమనబోలు, అబిద్ నగర్ గ్రామాల నూతన సర్పంచులుగా ఎన్నికైన మామిడాల నర్సమ్మ మల్లయ్య, నాయిని అమరావతి రామచంద్రారెడ్డి, ఉప సర్పంచ్ లు గా కోల కృష్ణ గౌడ్, సాయి రెడ్డి కృష్ణారెడ్డి, ఇరుగామాల వార్డు మెంబర్ల ప్రమాణ స్వీకారం మహోత్సవానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరు రామచంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ ప్రజలు ,మహిళలు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పంచాయతీగా గుండాలను తీర్చిదిద్దుతాం

## దేవనబోయిన ఐలయ్యకు 1418 ఓట్లతో జిల్లాలోనే అత్యధిక మెజారిటీ

**గుండాల, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):**

గుండాల గ్రామాన్ని ఆదర్శ పంచాయతీగా అభివృద్ధి చేస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గుండాల గ్రామ సర్పంచిగా దేవనబోయిన ఐలయ్యకు 1418 ఓట్ల భారీ మెజారిటీ లభించడంతో సోమవారం నిర్వహించిన ప్రమాణ స్వీకారం అనంతరం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ దేవనబోయిన ఐలయ్య, ఉపసర్పంచ్ ఆవుల సాయి ప్రసాద్తో పాటు గెలుపొందిన వార్డు సభ్యులకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించడంతో ప్రజలు తమ పాలకవర్గాలను ఎన్నుకున్నారని అన్నారు. దేవనబోయిన ఐలయ్యపై గ్రామ ప్రజలు ఉంచిన నమ్మకమే ఈ భారీ మెజారిటీకి నిదర్శనమని,





ఆ నమ్మకానికి తగ్గట్టుగా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, ద్యాప కృష్ణారెడ్డి, ఏలూరి రామ్‌రెడ్డి, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొత్త తండా సమగ్రాభివృద్ధికి కృషి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):కొత్త తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కొత్త తండా గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన ధారవత్ వెన్నెల పాండు నాయక్ అన్నారు.సోమవారం కొత్త తండా నూతన గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఇచ్చిన హామీల అన్నింటిని నెరవేరుస్తానని అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ వాగ్యా నాయక్,గూగులోతు లింగానాయక్,బదావత్ నరేష్,బానోతు రవి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఖబసంతపురం సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా :నూతన సర్పంచ్ రత్నమాల.

రాజాపేట, డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):రాజాపేట మండల పరిధిలో ని బసంతపురం గ్రామం ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని బసంతపురం గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన మెండు రత్నమాల సత్తి రెడ్డి అన్నారు.సోమవారం బసంతపురం నూతన గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.ఇచ్చిన హామీల అన్నింటిని నెరవేరుస్తానని అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మెండు భాస్కర్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఆ ఒక్క పంచాయితీ మినహా.. అన్ని పంచాయతీల్లో కొలువు దీరిన నూతన పాలకవర్గం పండుగలా ప్రమాణస్వీకారోత్సవం

మిర్యాలగూడ, డిసెంబర్ 22,( ప్రజాజ్యోతి ): నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గం లోని గ్రామాలలో ప్రజాస్వామ్య పండుగ నెలకొంది. రెండేళ్లు గా ప్రత్యేక అధికారుల పాలనలో ఉన్న గ్రామ పంచాయతీలలో సోమవారం కొత్త పాలకవర్గాలు అధికారికంగా కొలువు తీరాయి. ఇటీవల రెండవ దశ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించి ఎన్నికైన సర్పంచ్,



ఉపసర్పంచ్ వార్డు సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రమాణ స్వీకారోత్సవాలు జరిగాయి. నియోజకవర్గంలో మొత్తం 119 గ్రామపంచాయతీలు ఉండగా, ఏకగ్రీవ పంచాయతీలతో కలిపి118 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు




సభ్యులు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో ప్రమాణ స్వీకారం చేశారు. గతం లో మాదిరిగా కాకుండా సవరించిన ఎన్నికల సంఘం నిబంధనలు అనుసరించి అసెంబ్లీ తరహా లో ముందుగా సర్పంచ్ ,ఉప సర్పంచ్, వారివెంట వార్డుల క్రమంలో సభ్యులు పదవి స్వీకార ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే కార్యదర్శులు నూతన పాలకవర్గం కు బాధ్యతలు అప్పగించారు. అలాగే ఓటు వేసి గెలిపించిన ప్రజలకు పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు. కాగా హైకోర్టు ఆదేశాలతో మాడుగులపల్లి మండలంలోని ఇందుగుల గ్రామ పంచాయతీ ఎన్నికలు నిలిపివేస్తూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేశారు.తదుపరి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహిస్తామని అధికారులు పేర్కొన్నారు. దీంతో నియోజకవర్గంలో ఆ గ్రామం మినహా అన్ని గ్రామ పంచాయతీలలో యధావిధిగా నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టాయి.

# సర్పంచ్ ప్రమాణ స్వీకారం రోజు విషాదం

గ్రామ సర్పంచ్ శభాష్



**ఆలేరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో నూతన గ్రామ సర్పంచ్ గా గ్యార కుమారస్వామి గెలుపొందారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 22 రోజు ప్రమాణ స్వీకారం మహొత్సవానికి ముహూర్తం ఖరారు చేశారు. కానీ ఆదివారం గ్రామంలో నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్ తల్లి గుండెపోటుతో మరణించగా సోమవారం ప్రమాణ స్వీకారం చేయకుండా సర్పంచ్ గా ఎన్నికైన కుమారస్వామి మానవతా దృక్పథంతో వార్డు మెంబరు కన్నతల్లి చనిపోగా వారి చావు ఊరేగింపుకు డప్పు కొట్టారు. గ్రామంలో సర్పంచ్ శభాష్ అనే విధంగా పనిచేశారు.

# రాయినిగూడెం సర్పంచిగా కుర్మేటి హరికృష్ణ

ప్రమాణస్వీకారం చేసిన పాలకవర్గం

చింతపల్లి డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) స్థాయిని ఎన్నికలో



గెలుపొందిన నూతన సర్పంచులను అభిమానులు శాలువతో ఘనంగా సన్మానించారు.చింతపల్లి మండలం రాయినిగూడెం నూతన సర్పంచిగా కుర్మేటి హరికృష్ణతో పాటు ఉపసర్పంచి,వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించారు.స్థానిక ఎన్నికల్లో ప్రత్యర్థిపై కుర్మేటి హరికృష్ణ 61 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం



సాధించారు.మూడో విడతలో గెలుపొందిన అభ్యర్థులను సోమవారం చింతపల్లి మండల వ్యాప్తంగా ఉన్న 36 గ్రామపంచాయతీల్లో ప్రమాణస్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.స్థానిక ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటానని తెలిపారు తనపై నమ్మకంతో గెలిపించిన ఓటరు మహాశ్రేయులకు ఎల్లప్పుడు ఋణపడి ఉంటానని తెలిపారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను,ప్రత పేదవారికి అందేలా చూస్తానని తెలిపారు.పార్టీలకు అతీతంగా ఎలాంటి విభేదాలు లేకుండా పాలకవర్గంతో కలిసికట్టుగా పనిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచి కుర్మేటి హరికృష్ణ,ఉపసర్పంచి ఎలిశెట్టి శ్రీకాంత్,వార్డు సభ్యులు కుర్మేటి యాదయ్య,దూదిమెట్ల లక్ష్మమ్మ,కుర్మేటి ఉమారాణీ,కడారి చందు,నల్లగాసు అంజి యాదవ్,నోడల్ అధికారి,గ్రామస్తులు ఉన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా. ఎమ్మెల్యే

నాగారం డిసెంబర్ 22 ప్రజా జ్యోతి

గ్రాముల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన ఫణిగిరి సర్పంచ్ ఎర్ర సావిత్రి యాదగిరి నాగారం బంగ్లా సర్పంచ్ బయ్యం సుజాత వెంకన్న వర్ధమానుకోట సర్పంచ్ ఆకుల బుచ్చిబాబు ల సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పై నమ్మకంతో సర్పంచులను గెలిపించిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించి ప్రజా పాలన అందించేందుకు పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సమస్యలే ప్రధాన లక్ష్యం


సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇస్తా

వద్దిపట్ల సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీనయ్య

ఉపసర్పంచిగా భూతం చంద్రయ్య

**దేవరకొండ,పీఏ పల్లి,డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి):**

గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు అధికారికంగా సోమవారం పీఏ పల్లి మండలం వద్దిపట్ల గ్రామాపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గా శ్రీనయ్య ఉపసర్పంచ్ గా భూతం చంద్రయ్య మరియు వార్డు సభ్యులతో కలిసి వారిచే గ్రామ స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయం అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన మా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ, ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా




పనిచేస్తామని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఆయా గ్రామాల కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచులకు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్ఆర్ఎం పాఠశాలలో అలరించిన గణిత ప్రదర్శన

### గణిత శాస్త్రవేత్త రామానుజన్ సేవలు చిరస్మరణీయం





కోదాడ టౌన్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):
గణిత మాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు కోదాడ ఎస్ఆర్ఎం పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు తమ పాఠశాల యాజమాన్యం గణిత మేళా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ కేశినేని శ్రీదేవి తెలిపారు. భారతీయ గణిత కీర్తిని దశదిశలా చాటిన మేధావి రామానుజన్ అని, విద్యార్థుల్లో ఆలోచనలు పెంచేందుకు ఇలాంటి వేడుకలు దోహదపడతాయని పేర్కొన్నారు. రామానుజన్ జీవిత విశేషాలను విద్యార్థులు ప్రసంగాల రూపంలో వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

# నమ్మకాన్ని నిలబెడతా - పోల్నెడి నరసమ్మశ్రీనివాసరావు

గుడిమల్కాపురం, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి): ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని గుడిమల్కాపురం సర్పంచ్ పోల్నెడి నరసమ్మ శ్రీనివాసరావు అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పోల్నేడీ నరసమ్మ శ్రీనివాసరావు యాదవ్‌తో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోల్నెడి నరసమ్మ శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై గ్రామస్తులు ఉంచిన నమ్మకాన్ని గౌరవిస్తూ గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. తన విజయానికి సహకరించిన గ్రామ పెద్దలు, యువత, మహిళలు, ప్రతి ఓటరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా ప్రజల సలహాలు, సూచనలతో ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో గుడిమల్కాపురం గ్రామాన్ని అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా కొర్రోని తండా గ్రామపంచాయతీ నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకారం





### సర్పంచ్ గా బుజ్జి లక్ష్మణ్ నాయక్, ఉప సర్పంచ్ గా కొర్ర నాగరాజ్ నాయక్.

కొండ మల్లేపల్లి, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని కొర్రోని తండా గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన పాలక వర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి లక్ష్మణ్ నాయక్, ఉపసర్పంచ్ కొర్ర నాగరాజ్ నాయక్ తో పాటు వార్డు సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పాలక వర్గానికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల సమర్థ అమలు కోసం సమిష్టిగా కృషి చేస్తామని నూతన సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ తెలిపారు. గ్రామంలో తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని, ప్రతి వార్డు సభ్యుడిని కలుపుకొని పారదర్శక పాలన అందిస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా డాక్టర్ వేణుధర్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మాధురి, గ్రామ కార్యదర్శి విజయ్ కుమార్ తో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, యువకులు పాల్గొని నూతన పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# గ్రామ సమస్యలే ప్రధాన లక్ష్యం

### సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం ఇస్తా

### పుటంగండి సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన రామ నాయక్

### ఉపసర్పంచి గా చెరుకు సురేష్

దేవరకొండ,పీఏ పల్లి,డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి):
గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు అధికారికంగా సోమవారం పీఏ పల్లి మండలం పుటంగండి గ్రామాపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గా రామ నాయక్ ఉపసర్పంచ్ గా చెరుకు సురేష్ మరియు వార్డు సభ్యులతో కలిసి వారిచే గ్రామ స్పెషల్ ఆఫీసర్లు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయం అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన మా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ, ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఆయా గ్రామాల కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచులకు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రమాణ స్వీకారం చేసిన ఉపసర్పంచ్ చెట్టిపల్లి పరుశురాములు

గుండాల, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):

గుండాల మండల పరిధిలోని వస్తాకొండూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ చెట్టిపల్లి పరుశురాములు సోమవారం పంచాయతీ కార్యాలయంలో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపీఓ సలీం సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులతో దేవునిపై ప్రమాణం చేయించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవిస్తూ, రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని వారు ప్రమాణం చేశారు. గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ సర్పంచ్, వార్డు సభ్యులతో కలిసి ఉపసర్పంచ్ పరుశురాములు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ పరుశురాములు మాట్లాడుతూ, వస్తాకొండూర్ గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.
గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, త్రాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, వీధి లైట్లు, సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలుకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకొని గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని ఉపసర్పంచ్ పరుశురాములు తెలిపారు



# కప్రాయిపల్లి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని కప్రాయిపల్లి గ్రామానికి నూతనంగా ఎన్నికైన పాలకవర్గం సోమవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌గా రాగిరు నర్మద సత్యనారాయణ, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు అధికారుల సమక్షంలో ప్రమాణం చేశారు. అనంతరం మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఆశీర్వదించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరితో సమన్వయంతో పనిచేస్తూ, పార్టీలకు అతీతంగా ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, యువకులు, మహిళలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోమవరం గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం



నేరేడుచర్ల డిసెంబరు 22 (ప్రజా జ్యోతి) సోమవరం గ్రామంలో సర్పంచ్ గా "షేక్ రహీముద్దీన్" ఉప సర్పంచ్ గా "ఆడపు గోపీనాథ్" ప్రమాణ స్వీకారం చేశారు మరియు వార్డు మెంబర్లు పెద్దపంగ స్నేహ, షేక్ సొందు మియా, మామిడి మానెయ్య, దుద్దూరి రంగప్ప, రేబల్లి పుల్లమ్మ, పెద్దపంగ విజయ్, దోరేపల్లి విజయ్, వాడపల్లి చంద్రకళ, పెద్దపంగ స్రవంతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటామని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుంటాం అని ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది

## గాంధీజీ లో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు...

నాంపల్లి, డిసెంబర్, 22(ప్రజా జ్యోతి):భారతీయ గణిత శాస్త్ర మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులు శ్రీనివాసా రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గణితంలో చేసిన కృషి గురించి నేటి తరానికి అవగాహన కల్పించడమే కాకుండా మనదేశంలో గణితశాస్త్ర అధ్యయానికి అదనపు ప్రోత్సాహం అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థి గణిత శాస్త్రంలోని ప్రతి విషయాన్ని సమగ్రంగా, విశ్లేషణాత్మకంగా గ్రహించి, సాధన చేసి, పట్టు సాధించి విజయవకాశాలను మెరుగుపరచుకొని, సమాజంలో అగ్రగామిగా కొనసాగాలని చెప్పారు. గణితం కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాదని, రోజువారి జీవితంలో దాని ప్రాముఖ్యతను, సృజనాత్మకతలను తెలియపరచాలన్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు తయారుచేసిన వివిధ గణిత బోధన పరికరాలతో మేల నిర్వహించారు.

# నూతన సర్పంచ్ కి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే.

**ప్రజల భాగస్వామ్యంతో పారదర్శక పాలనకు నూతన సర్పంచ్**

**సమన్యాయ పాలనతో గ్రామాభివృద్ధి లక్ష్యం**

**ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ..**

**నడిగూడెం , డిసెంబర్ 22, ప్రజా జ్యోతి:**

మండల పరిధిలోని కరివిరాల గ్రామంలో నూతన సర్పంచ్ గా మారోజు పార్వతమ్మ ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రమాణ స్వీకార సభ గ్రామంలో





రాజకీయంగా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ హాజరై నూతన సర్పంచ్ మారోజు పార్వతమ్మ ఉపసర్పంచ్ రానబోతు కృష్ణారెడ్డి ల ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. తన సొంత గ్రామమైన కరివిరాలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి విజయం సాధించడంతో మాజీ ఎమ్మెల్యే ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. గ్రామస్థాయిలో పార్టీపై ప్రజల విశ్వాసం మరింత బలపడిందని, ఈ విజయం నాటి బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ విధానాలకు గ్రామీణ ప్రజలు ఇచ్చిన స్పష్టమైన మద్దతుగా ఆయన అభివర్ణించారు. నూతన సర్పంచ్ మారోజు పార్వతమ్మ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లక్ష్యంగా, ప్రతి వార్డు అవసరాలను గుర్తించి సమన్యాయ పాలన అందిస్తానని హామీ ఇచ్చారు. తాగునీరు, డ్రైనేజ్, రహదారులు, పారిశుద్ధ్యం, మహిళా సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చి కరివిరాలను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, నాయకులు, మహేష్ రెడ్డి, కమల్, వెంకటేష్, కలకొండ ఉపేందర్, మాజీ జెడ్పిటిసి ఉపేందర్, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామంలో పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు..

# వినూతన రీతిలో ప్రమాణ స్వీకారానికి వచ్చిన గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య

**మహనీయుల అడుగుజాడల్లో గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**

**గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుగా**

**గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య**

**కోదాడ టౌన్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):**

మహనీయుల ఆశయాలతో ముందుకు సాగుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ప్రమాణ స్వీకార మహెూత్సవాన్ని గ్రామ ప్రజలంతా పండగలా మేళ్ల తాళాలు, భాజాభజంత్రీలతో పూజారి ఆశీర్వవచనాలతో ఘనంగా



ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారి చే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బుద్ధుని, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసినారు. అనంతరం ఏర్పాటుచేసిన సన్మానోత్సవ సభలో సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య మాట్లాడుతూ గ్రామంలో విద్యావంతులు, మేధావులు, పెద్దలు, పాలకమండలి తో కలిసి గ్రామంలో సమస్యలను వెలికి తీసి ఆ సమస్యలను తీర్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. నా మీద నమ్మకంతో నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి, గ్రామ పెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు, పదవ తరగతి బ్యాచ్ ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌గా ఆర్ల కావ్య వెంకటేష్ యాదవ్ ప్రమాణ స్వీకారం

- జుబ్లాక్ పల్లి అభివృద్ధే లక్ష్యం
- ఆర్ల కావ్య వెంకటేష్ యాదవ్, ఉప సర్పంచ్ ఆర్ల లింగస్వామి యాదవ్



భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):

మండల పరిధిలోని జుబ్లాక్ పల్లి గ్రామానికి నూతనంగా ఎన్నికైన పాలకవర్గం అధికారుల ఆధ్వర్యంలో సోమవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్‌గా ఆర్ల కావ్య వెంకటేష్ యాదవ్, ఉపసర్పంచ్‌గా ఆర్ల లింగస్వామి యాదవ్‌తో పాటు వార్డు సభ్యులు అధికారుల సమక్షంలో ప్రమాణం చేశారు. అనంతరం సర్పంచ్ ఆర్ల కావ్య వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయబోమని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలననే తన ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ప్రతి వర్గానికి సమాన న్యాయం చేస్తూ ప్రజల సహకారంతో జుబ్లాక్ పల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నిరంతరం గ్రామ సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బెండలపాడు సర్పంచ్ గా వంగాల పార్వతమ్మ ప్రమాణ స్వీకారం

నార్కట్ పల్లి, డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి): మండలంలోని నూతన గ్రామపంచాయతీగా ఏర్పడ్డ బెండల పహాడ్ నూతన ప్రమాణ స్వీకారం చేశారు. ఉప సర్పంచ్ గా బొబ్బిలి జానీ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, రహదారులు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్య సేవలు అభివృద్ధికి రాజధానిత్వం ఇస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరికి సహకారం ఇస్తామని పేర్కొన్న సర్పంచ్, పాలకవర్గ సభ్యులందరూ కలసికట్టుగా పని చేసి, బెండల పాడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ



కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు వంగాల సైదులు, వార్డ్ మెంబర్స్ వంగాల నాగయ్య, సైదిరెడ్డి, గ్రామ ప్రముఖులు సురేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, వంగాల బిక్షం, జలంధర్, వంగాల దశరథ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పాలకీడు సర్పంచ్ గా పల్లి సుజాత బాధ్యత స్వీకరణ




పాలకవీడు, డిశంబర్22(ప్రజా జ్యోతి):
పాలకీడు గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌గా పల్లి సుజాత వైస్ సర్పంచిగా మేకల లక్ష్మి. వార్డు సభ్యులు బుర్రి సునీత,, కొండ నాగమణి, కొత్తపల్లి జ్యోతి, మీసాల రాజశేఖర్, పాత కోటి వెంకటయ్య, కుర్ర రజిత, ఎస్కే జానీ. అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు.
ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాలకీడు తహశీల్దార్ కమలాకర్ పాల్గొని నూతన సర్పంచ్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచి పల్లి సుజాత మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలు కోసం కృషి చేస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో పాలకీడు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్ అనిల్ కు సన్మానం



ఆలేరు డిసెంబర్ 22 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామ నూతన సర్పంచిగా గెలుపొందడంతో సోమవారం ఆలేరు పట్టణానికి చెందిన ప్రముఖులు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ కౌన్సిలర్ అంగిడి ఆంజనేయులు, విజయ్ కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా

గ్రామాభివృద్ధే మా ధ్యేయం
తాగునీరు,పారిశుద్ధ్యం, రోడ్లు, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం
తాటికోల్ గ్రామ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన చలమల్ల విజయ్ కుమార్
ఉపసర్పంచి గా మారుపాకుల సురేష్ గౌడ్
దేవరకొండ , డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి):
గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు అధికారికంగా సోమవారం దేవరకొండ మండలంలోని తాటికొల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గా చలమల్ల విజయ్ కుమార్, ఉపసర్పంచ్ గా మారుపాకుల సురేష్ మరియు వార్డు సభ్యులతో కలిసి వారిచే మండల ఎంపీడీవో చేతుల మీదగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. అత్యధిక మెజార్టీతో నన్ను గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా అలాగే గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయం అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన మా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ, ప్రజలతో కలిసి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో ఆయా గ్రామాల కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచులకు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.



# పుట్టింటికి అంటూ వెళ్లిన వివాహిత అదృశ్యం

మిర్యాలగూడ, డిసెంబర్ 22,( ప్రజాజ్యోతి ): భర్తతో గొడవపడి పుట్టింటికి వెళ్తానంటూ బయటికి వెళ్లిన వివాహిత అదృశ్యమైనట్లు ఆమె తండ్రి సోమవారం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన మెరుగు వసంత కుమార్ పెద్ద కుమార్తె అయిన ధార విరిజ ను పది సంవత్సరాల క్రితం మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన ధార సంతోష్ కు ఇచ్చి వివాహం జరిపించారు. వారికి ముగ్గురు సంతానం కాగా గత నెల రోజులుగా విరిజకు అమ్మ భర్త సంతోష్ కు మధ్య కుటుంబ విషయంలో గొడవలు జరుగుతూ ఉండేవని, అదే క్రమంలో ఈనెల 20వ తారీకున సంతోష్ తో గొడవపడిన విరిజ తన పుట్టింటికి వెళుతున్నానని చెప్పి ఇంటిలో నుండి వెళ్ళిపోయింది. రెండు రోజులైనప్పటికీ అటు పుట్టింటికి కానీ, గూడూరు గ్రామానికి కానీ రాకపోవడంతో విరిజ తండ్రి వసంత కుమార్ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం తో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. విరిజ ఆచూకీ తెలిసినవారు పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్ ఐ కోరారు.

# స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో జూలూరు విద్యార్థినుల ప్రతిభ

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి):
సోమవారం హైదరాబాద్ మియాపూర్‌లో నిర్వహించిన స్టేట్ లెవెల్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో మండలంలోని జూలూరు గ్రామానికి చెందిన విద్యార్థినులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో పలు పతకాలు సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచారు. పతకాలు సాధించిన విద్యార్థినులను పోచంపల్లి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) ప్రభాకర్ అభినందించారు. క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పోటీల్లో
ఎన్. పావని %-% గోల్డ్ మెడల్,
కె. ప్రభావిత %-% గోల్డ్ మెడల్,
తన్మయి %-% గోల్డ్ మెడల్,
హారిక %-% సిల్వర్ మెడల్,
పి. శ్రావణి వర్షిత %-% సిల్వర్ మెడల్, వర్షిక %-% బ్రాంజ్ మెడల్, రిషిత %-% బ్రాంజ్ మెడల్, జెస్సికా %-% బ్రాంజ్ మెడల్, భువన %-% బ్రాంజ్ మెడల్ సాధించినట్లు కరాటే శిక్షకులు మాస్టర్ గంగాదేవి జంగయ్య, వినోద్ కుమార్, బాల్‌రాజ్ మాస్టర్లు తెలిపారు.
విద్యార్థినుల విజయానికి గ్రామ సర్పంచ్ కాసుల అంజయ్య గౌడ్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.



# ప్రజాపాలనకు శ్రీకారం

### నేలపట్ల సర్పంచ్‌గా వసంత నాగేష్ గౌడ్ ప్రమాణ స్వీకారం

చౌటుప్పల్, డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి ) : చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ



పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌గా గంగాపురం వసంత నాగేష్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు. నేలపట్ల గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, పండుగల నిర్వహణతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని తెలిపారు.

తనను భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు, తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

### ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



నూతనకల్.. డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు గణిత సంబంధిత సూత్రాలను తెలియజేసే పరికరాలను తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ జీవితంలో గణితం ఉపయోగాలను, ప్రాముఖ్యతను, గణిత మాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ గూర్చిన విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్, బిక్కి రామన్న గౌడ్, ముగుల్ల వెంకటనారాయణ, మహమ్మద్ మతిన్, నల్లగొండ వెంకట్, మొగుళ్ళ మధు, సౌమ్య, ప్రియాంక, రాజేశ్వరి, నవ్య, హేమలత, యాస్మిన్, సునీత, ప్రియాంక, స్వప్న, పావని, శృతి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### గుర్తుతెలియని యువకుని మృతదేహం లభ్యం

మిర్యాలగూడ, డిసెంబర్ 22,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యమైనట్లు రూరల్ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. రైల్వే కీ మాన్ శ్రవణ్ కుమార్ లైన్ చెకింగ్ చేస్తున్న క్రమంలో స్టేషన్ కు 150 మీటర్ల దూరంలో మృతదేహం ఉన్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించాడు.



అక్కడికి చేరుకున్న పోలీసులు పంచనామా నిర్వహించారు. మృతిని వయసు 30 నుండి 35 సంవత్సరాలు మధ్య కలిగి ఉండి, నలుపు రంగు జీన్స్ ప్యాంట్, తెలుపు రంగు పై ఆకాశం నీలం రంగు నిలువుగీతల చొక్కా ఉందని, చేతి పైన ఐ లవ్ యు రాజ్, వెంకటేష్, లోకేష్ అనే టాటూ మార్కులు ఉన్నట్లు ఎస్సై తెలిపారు. రెండు రోజుల క్రితమే మృతుడు చనిపోయినట్లుగా అంచనా వేస్తున్నామని, ప్రమాదవశాత్తు రైలు నుండి జారి పడిపోయాడా, లేక మరి ఏదైనా కారణం ఉందా అనే కోణాలలో ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ లో భద్రపరిచామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. మృతుడి గురించి ఎలాంటి వివరాలు తెలిసిన పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు.

# సంస్థాన్ నారాయణపూర్ మండలంలో.. అంగరంగ వైభవంగా సర్పంచు, ఉపసర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకారాలు





సంస్థాన్ నారాయణపురం,

డిసెంబర్ 22, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం వ్యాప్తంగా 31 గ్రామపంచాయతీలలో సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు సోమవారం గ్రామపంచాయతీ భవనాల్లో ఘనంగా ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. అధికారులు సర్పంచులు పాలకవర్గ సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించి పంచాయతీ రికార్డులలో సంతకాలు చేయించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లిగంటి సత్యం, సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే మల్ల వెంకట్ రెడ్డి లు కొన్ని గ్రామాలలో ప్రమాణ స్వీకార కార్యక్రమాలకు హాజరయ్యారు. సిపిఐ కాంగ్రెస్ పార్టీ ల నుంచి గెలుపొందిన సర్పంచ్లను పాలకవర్గ సభ్యులను అభినందించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి తన స్వగ్రామం మల్లారెడ్డి గూడెం గ్రామంలో సర్పంచ్ అన్నం మల్లేష్ పాలకవర్గ సభ్యులను అభినందించారు. మండల కేంద్రంలో ప్రమాణ స్వీకారం అనంతరం సిపిఐ కాంగ్రెస్ పార్టీ ల ఆధ్వర్యంలో భారీగా పటాకులు కాలుస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. మరి కొన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాల వద్ద సాదాసీదాగా ప్రమాణ స్వీకార కార్యక్రమాలను నిర్వహించారు. ఎన్నికలు జరిగిన వెంటనే అధికారులు గ్రామపంచాయతీ భవనాలకు రంగులు వేసి ముస్తాబు చేశారు. బిజెపి మండల అధ్యక్షుడు సుర్వీరాజు గౌడ్ సతీమణి సౌజన్య అల్లం దేవి చెరువు గ్రామంలో, సిపిఐ రాష్ట్ర మండల అధ్యక్షుడు కొరిమిద్దె శ్రీనివాస్ సతీమణి వినోద కోత్లాపురంలో గ్రామంలో సర్పంచ్గా ప్రమాణ స్వీకారం చేశారు. సర్వేల్ గ్రామ సర్పంచ్ గా చిలుక రాజు చందన రాజు, చిల్లాపురంలో మేకల రామ్ నరసింహ, చిమిర్యాలలో ఉప్పల రమేష్, జనగాం లో లోడే రఘు, గంగ ముల తండాలో కరంటూతు లచ్చు నాయక్, గుజ్జా లో ఎర్ర కవిత సైదులు, కడప గండి తండాలో కరంటూతు రాము, కంకణాల గూడెం లో పాలెం వీరేశ్ గౌడ్, లచ్చమ్మ గూడెం లో తోటకూరి శంకర్, లింగం వారి గూడెం లో కత్తుల జ్యోతి, మరి బాయ్ తండాలో మెగావత్ కిషన్, మహమ్మదాబాద్ లో ముత్యాల అంజయ్య, పుట్టపాక లో గజం అనిత సత్యనారాయణ, రాచకొండలో కాట్రోత్ కవిత రఘు, తూం బావి తండాలో జరుపుల జగన్, కడీల బావి తండాలో కాట్రోతు లక్ష్మీసాగర్, కొర్లగడ్డ తండాలో ఆమ్గోత్ రాజు నాయక్, గుడిమల్కాపురంలో మన్నె శ్రీనివాస్ రెడ్డి, దాకు తండాలో కరెంటు శ్రీను నాయక్, కొత్తగూడెంలో చెరుకుపల్లి బీరయ్య, పల్లగట్టు తండాలో కేలోత్ విజయేందర్, రాధానగర్ తండాలో కరెంటు లక్ష్మీ శ్రీ రామ్, వాచ్య తండాలో వాంకుడు శోభా సుధాకర్, వెంకం బావి తండాలో పానుగోతు వసంత బాలునాయక్, వావిల్లపల్లిలో ఐతరాజు సరళ చంద్రయ్య, బోటి మీద తండాలో మేఘ వత్తు రూపాలి లు సర్పంచులుగా ప్రమాణస్వీకారం చేశారు.

# కనకాల శ్రీశైలంకు ఘన సన్మానం

ఎల్లంబావిలో గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

చౌటుప్పల్, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి): చౌటుప్పల్ మండలంలోని ఎల్లంబావి గ్రామంలో సోమవారం గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌గా గుర్రం వనజ, ఉపసర్పంచ్‌గా సామిడి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులుగా కనకాల శ్రీశైలం, కప్పరి భుజంగం, గట్టు కావ్య, వరకల సువర్ణ తదితరులు ప్రమాణం చేశారు.

సమావేశంలో కనకాల శ్రీశైలంను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కనకాల కృష్ణ, బీరయ్య, ఐలయ్య, నీల ఐలయ్య, కంకల భాస్కర్, రామలింగం, వెంకటేష్, గణేష్, నరేష్,



శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే మా ధ్యేయం

### తాగునీరు,పారిశుద్ధ్యం, రోడ్లు, సంక్షేమ పథకాలకు ప్రాధాన్యం

### పాత్లావత్ తండా గ్రామ సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన కొర్ర శ్రీను నాయక్

దేవరకొండ , డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి):

గ్రామ పాలనలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులు అధికారికంగా సోమవారం దేవరకొండ మండలంలోని పాత్లావత్ తండా గ్రామాపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గా కొర్ర శ్రీను నాయక్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులతో కలిసి వారిచే మండల ఎంపీడీవో గారి చేతుల మీదగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయం అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన మా ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదల, తాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రతి వార్డుకు సమాన న్యాయం చేస్తూ, ప్రజలతో కలిసి నిర్ణయాలను తీసుకుంటామని చెప్పారు. యువత, మహిళలు, రైతులు, పేద వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తామని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు.



కార్యక్రమం లో ఆయా గ్రామాల కార్యదర్శులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచులకు, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా పాలకవర్గం ప్రమాణ స్వీకారం.

నాగారం డిసెంబర్ 22 ప్రజా జ్యోతి

స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు వార్డు మెంబర్ లుగా గెలుపొందిన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామ ల నాగారం నాగారం బంగ్లా పస్తాల పసునూరు లక్ష్మాపురం శాంతినగర్ ఫణిగిరి మామిడిపల్లి ఈటూరు మాచిరెడ్డిపల్లి వర్ధమానుకోట డి కొత్తపల్లి నరసింహుల గూడెం పేరబోయిన



గూడెం పంచాయతీల వద్ద ప్రభుత్వం నియమించిన అధికారులచే ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో నాగారం సర్పంచ్ గా గుంటకండ్ల రామచంద్ర రెడ్డి నాగారం బంగ్లా సర్పంచ్ గా బయ్యం సుజాత వెంకన్న పసునూరు సర్పంచ్ గా కమటం సునీత శ్రీనివాస్ పస్తాల సర్పంచ్ గా బుక్క శ్రీనివాస్ లక్ష్మపురం సర్పంచ్ గా గుగులోతు రవీందర్ నాయక్ శాంతినగర్ సర్పంచుల ఎస్.కె షాహిన్ యాకూబ్ వలి ఫణిగిరి సర్పంచ్ గా ఎర్ర సావిత్రి యాదగిరి మామిడిపల్లి సర్పంచ్ గా అంబటి శ్రీనివాస్ ఈటూర్ సర్పంచ్ గా వంగూరి దామోదర్ మాచిరెడ్డిపల్లె సర్పంచ్ గా వడ్డే వెంకన్న వర్ధమానుకోట సర్పంచ్ గా ఆకుల బుచ్చిబాబు ది కొత్తపల్లి సర్పంచ్ గా దోమలపల్లి సంధ్య గోవర్ధన్ నరసింహుల గూడెం సర్పంచ్ గా తరాల కవిత ఆంజనేయులు పేరబోయిన గూడెం సర్పంచ్ గా గండమల్ల లక్ష్మయ్య లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉప సర్పంచులు వార్డు మెంబర్లు ఆయా పార్టీల ముఖ్య కార్యకర్తలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ పాలకవర్గాల ప్రమాణ శ్రీకారం

హుజూర్ నగర్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని 11 గ్రామపంచాయతీలలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ప్రత్యేక అధికారులు వారిచే ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు వేపల సింగారం చక్కెర సైదమ్మ వీరారెడ్డి, లక్కవరం గౌవిని లింగస్వామి, శ్రీనివాసపురం కట్టా శ్రీనివాసరావు, అమరవరం కర్నాటి శిరీష వీరనాగిరెడ్డి, అంజలి పురం గోలి శ్రీనివాస్, లింగగిరి మేడి సునీత రమణ, సీతారాంపురం అద్దంకి సైదేశ్వర రావు, గోపాలపురం నందిపాటి శ్రీను, బూరుగడ్డ యరగాని రాధా నాగరాజు, మట్రిగూడెం షేక్
నాజియా పాషా, కరక్కాయల గూడెం మచ్చ వెంకటేశ్వర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రజల సహకారంతో గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు పెద్దపీట వేస్తామన్నారు. గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుమంత్ రెడ్డి, సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ ఓ లావణ్య,పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం

నూతనకల్.. డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :

గ్రామ పంచాయితీ సర్పంచ్ ప్రమాణ స్వీకారం పూర్తి అయింది.. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు తమతమ గ్రామపంచాయతీ కార్యాలయాలలో ప్రమాణ స్వీకారం చేశారు.. గ్రామ ప్రత్యేక అధికారులు వారిచే ప్రమాణ స్వీకారం చేయించారు. దీనితో నూతన గ్రామ పాలక వర్గం కొలువుదీరినట్టయ్యింది.. నూతనకల్ మహేశ్వరం మల్లికార్జున్, ఎర్రపహాడ్ గాడుదుల లింగరాజు యాదవ్, దిర్శనపల్లి పాండవుల లింగన్న, పెదనెమిల సురకంటి లావణ్యమధురెడ్డి, బికుమల్ల రామసహాయం మమత అనుపమ్ రెడ్డి, మాచినపల్లి గుగులోతు కోటేష్, లింగంపల్లి మాదాసు చిన్నవెంకన్న, మిర్యాల అనంతుల శ్రీనివాస్, చిల్పకుంట్ల అంజపల్లి నర్సమ్మలక్ష్మయ్య, వెంకేపల్లి ఇమ్మడి జయకుమార్, యడవల్లి జటంగి సరిత కృష్ణ యాదవ్, తాళ్లసింగారం జటంగి



నాగలక్ష్మి గణేష్ యాదవ్, టీక్యాతండ లావుడ్య జ్యోతిసుధాకర్, బక్కహేమ్లాతండా గుగులోతు కృష్ణ నాయక్, సోమ్లాతండా గుగులోత్ దీపశంకర్ నాయక్, అలుగునూరు కాస నరేందర్, కొత్తతండా బానోతు శ్రీను తదితరులు నూతన సర్పంచులుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్దే ధ్యేయంగా పనిచేసి గ్రామాలను సస్యశ్యామలంగా అన్ని రంగాలలో ముందుండేలా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తమపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని వివరించారు.. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి

రాఘవపురం క్రాస్ రోడ్ గ్రామ సర్పంచ్ కోల లింగయ్య

సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22(ప్రజాజ్యోతి):రాఘవపురం క్రాస్ రోడ్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఆ గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన కోల లింగయ్య అన్నారు.సోమవారం రాఘవ పురం క్రాస్ రోడ్ గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ఇచ్చిన హామీల అన్నింటిని నెరవేరుస్తానని అన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాటికొండ సుజిత్ రెడ్డి,వార్డు సభ్యులు, నాయకులు కారింగుల లింగమూర్తి,




మండవ శ్రీను, బత్తిని శ్రీను, బట్టిపల్లి సైదులు, బట్టిపల్లి నాగమల్లయ్య, తాటికొండ సోమిరెడ్డి, రాచకొండ సోమయ్య రాచకొండ మల్సూర్,కోలా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి నంది వాహన సేవ

యాదగిరిగుట్ట,డిసెంబర్22(ప్రజా జ్యోతి):యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కొండపైన శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం తెల్లవారుజాము నుండి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం అర్చన చేశారు. అనంతరం సాయంత్రం నంది వాహన సేవ వేదమంత్రాలతో మంగళ వాయిద్యాలతో ఊరేగించారు. స్వామివారి దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు.ఈ ఊరేగింపు సేవలో ఆలయ సిబ్బంది కె లక్ష్మీ నరసింహ చార్యులు అర్చకులు నరసింహమూర్తి సాయి పవన్ శర్మ , ఆస్థాన విధ్వంసులు మంగళ వాయిద్యాలు భక్తుల మధ్య నంది వాహన సేవ శివనామస్మరణతో అంగరంగ వైభవంగా ముందుకు సాగింది.



# పాలకురాలిగా కాదు.. సేవకురాలిగా పనిచేస్తా..!

**ఊరిని అభివృద్ధి పథంలో నడిపిస్తా**

**దామరచర్ల నూతన సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన బంటు రేణుక సిరి**

మిర్యాలగూడ, డిసెంబర్ 22,( ప్రజాజ్యోతి ): తన కెరీర్ను పక్కనపెట్టి సొంత ఊరికి సేవ చేయాలనే సంకల్పంతో వచ్చిన తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ఊరి కోసం పాలకురాలిగా కాకుండా సేవకురాలిగా పనిచేస్తానని, అభివృద్ధిలో గ్రామాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తానని మండల కేంద్రమైన దామరచర్ల నూతన



సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన విద్యావంతురాలు బంటు రేణుక సిరి అన్నారు. సోమవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్, మండల తహసిల్దార్ జవహర్ లాల్ నూతన పాలకవర్గం లో సర్పంచిగా రేణుక సిరి, ఉప సర్పంచ్ గాలి ప్రియాంక రెడ్డి లతోపాటు 14 మంది వార్డు సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించి అధికారికంగా పాలనాపగ్గాలను అందించారు.ఈ సందర్భంగా రేణుక సిరి మాట్లాడుతూ తన తండ్రి పోలీస్ శాఖలో ఉన్నత పదవిలో కొనసాగుతుండగా, తాను లా స్టూడెంట్ గా ఉన్నానన్నారు.పుట్టిన ఊరును అభివృద్ధి చేసి ఋణం తీర్చుకోవాల్లన్న తన తండ్రి ఆశయ సాధన కోసం, మొన్నటి వరకు గ్రామ ప్రజా ప్రతినిధిగా సేవలందించిన బాబాయ్ మాజీ సర్పంచ్ బంటు కిరణ్ సహకారంతో ప్రజాక్షేత్రంలో అడుగుపెట్టిన తనను, దామరచర్ల ఆదరించి అక్కున చేర్చుకుందని, గెలిపించి పట్టం కట్టిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నానని, ఎంతో రుణపడి ఉంటానని అన్నారు.